స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

జాతీయ జెండాతో ర్యాలీ

నెల్లూరు (టౌన్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 700 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీని నగరంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్, నగర కార్యదర్శి రాహుల్, నేతలు సాయి, నరసింహ, సమీర్, రాబర్ట్, సుమ న్, సౌజన్య, వినోద్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

'జిల్లాను సోమిరెడ్డి దోచుకున్నారు'

నెల్లూరు(దర్గామిట్ట): గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జిల్లాను దోచుకున్నారని.. జిల్లాను ఏమి అభివృద్ధి చేశారో తెలపాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య ప్రశ్నించారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. పార్టీ గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షుడు తలమంచి సురేంద్ర బాబు, వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్, పార్టీ తోటపల్లిగూడూరు మండల కన్వీనర్ శంకరయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.